

# ఆపరేషన్ సిందూర్
# సమీక్ష సమావేశం

- ❑ తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి
- ❑ దేశ సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇవ్వాలి
- ❑ ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావు లేదు
- ❑ అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు
- ❑ ఉద్యోగులు అంతా అందుబాటులో ఉండాలి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 7:** మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలి విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలి ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అసవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలి. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి. శాంతి భద్రతల కు భంగం కలుగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలి. బ్లడ్ బ్యాంకు ల్లో రక్తనిలువలు సిద్ధం చేసుకోవాలి. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలి. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్ ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలి. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలి. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలి. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలి. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలి.. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉంది ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి రాజధాని లోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాల ను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలి అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలి. హైదరాబాద్ లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలి. ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలి. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలి. హిస్టరీ షీటర్ లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలి

## మాక్ డ్రిల్ నిర్వహించిన చందానగర్ పోలీసులు

- ❑ అపర్ణ నియో, లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద అవగాహన
- ❑ చందానగర్ ఇన్స్పెక్టర్ సుంకరి విజయ్






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 7:** "ఆపరేషన్ సింధూర్" నేపథ్యంలో చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం మాక్ డ్రిల్ నిర్వహించారు. నల్లగండ్లలోని అపర్ణ నియో మాల్ వద్ద చందానగర్ ఇన్స్పెక్టర్ సుంకరి విజయ్ నేతృత్వంలో మాల్ సెక్యూరిటీ సిబ్బందితో కలిసి మాక్ డ్రిల్ నిర్వహించారు. అనుకోని సంఘటనలు, పేలుళ్లు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఇన్స్పెక్టర్ వివరించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్.) అధికారులు, సిబ్బందితో కలిసి చందానగర్ పోలీసులు మాక్ డ్రిల్ లో పాల్గొన్నారు. ఈ మాక్ డ్రిల్ లో ఎస్ఐ ఆంజనేయులు, ఇతర సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు


నవభూమి
హైదరాబాద్
08 మే,2025 గురువారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in


# అక్రమ నిర్మాణాలకు
# అడ్డా దమ్మాయిగూడ

- ❑ టౌన్ ప్లానింగ్ అధికారుల అండతో అక్రమ షెడ్లు నిర్మాణాలు
- ❑ బండ్లగూడ నుండి కీసరకు వెళ్ళే చీర్యాల ప్రధాన రహదారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్ నిర్మాణం
- ❑ దమ్మాయిగూడ టౌన్ ప్లానింగ్‌లో టిఎస్‌బి పాస్ చట్టాలు ఉన్నా లేనట్టే
- ❑ దమ్మాయిగూడ టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి నిలువెత్తు సాక్ష్యం ఈ అక్రమ షెడ్లు నిర్మాణాలు






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 07,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో గత నెల రోజులుగా అందినకాడికి దండుకోవడమే అధికారుల పనితీరుకు నిదర్శనమే జరుగుతున్న అక్రమ నిర్మాణాలు. గత నెలలో అక్రమాలపై ఓ దిన పత్రికలో ప్రచురించిన వార్తకు కూడా స్పందించని మున్సిపల్ అధికారులు వ్యవహారం.. ఎందుకంటే ప్రస్తుత ఎల్ ఆర్ ఎస్ లో మేం అంతా ఫిజీ అంటూ అక్రమ నిర్మాణాదారులకు వంతపాడుతూ సొమ్ము వెనకేసుకోవడం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారం. ఇలాంటివి దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. సాధారణంగా కమిషనర్లు మారుతున్నారు కానీ, టౌన్ ప్లానింగ్ అధికారులే ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదు. ఎందుకంటే కరెన్సీ వాసనకి అలవాటు పడ్డారో ఏమో తెలియదు కానీ అక్రమ నిర్మాణాలను యదేచ్చగా ప్రోత్సహిస్తూ వస్తున్నారు... ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు అనేక చట్టాలను తీసుకొస్తున్న అవి మాకు ఏమీ వర్తించవు అన్నట్టుగానే ప్రస్తుత మునిసిపల్ లోని కొంతమంది మాజీ నాయకుల అండ చూసుకొని అందిన కాడికి దండుకోవడమే పనిగా పెట్టుకుని వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఔరా అనిపిస్తోంది... ఇక అసలు వివరాల్లోకెళ్తే.. బండ్లగూడ నుండి కీసరకు వెళ్ళే చీర్యాల ప్రధాన రహదారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా చీర్యాల కమాన్ నుంచి మెయిన్ రోడ్డు త్రిశూల్ బార్ పక్కన అక్రమంగా భారీ షెడ్ ఎలాంటి అనుమతులను లేకుండా యదేచ్ఛగా అక్రమ షెడ్లు నిర్మాణాలు.. నేను నిర్మిస్తాను ఎవరు అడ్డుకుంటారో.. అడ్డుకోండి? అనే రీతిలో అన్ని తానే చేస్తున్నాడు. ఒక నాయకుడు అధికారికి అందినకాడికి ముట్టజెప్పిఆయన చేసే అక్రమ నిర్మాణాలను చూస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు వంత పాడుతున్నట్లుగా ఉందంటూ స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే దీనిపై స్పందించి సంబంధిత అక్రమ షెడ్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఏఇ ఏ జ్ఞానేశ్వర్

7

- ❑ పని కోసంఫిర్యాదు దారు నుంచి ఏఇ ఐదు లక్షల లంచం
- ❑ ఏమి నుంచి 5లక్షలు స్వాధీనం చేసుకున్న ఏసిబి అధికారులు

## ఇద్దరు వృద్ధ దంపతులను హత్య చేసిన నిందితుని అరెస్టు



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మే 7:** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వృద్ధ దంపతులను హత్య చేసిన నిందితున్ని అరెస్టు చేసినట్లు డిసిపి కోటిరెడ్డి చెప్పారు . ఫీద్బుషీరాబాద్ ఏసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు చెప్పారు. మే 4వ తారీఖున తెల్లవారుజామున ఇద్దరు వృద్ధ దంపతులను హత్య చేసినట్లు సమాచారం రావడంతో అల్వాల్ సి ఐ రాహుల్ దేవ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు. పూర్వపు ఖమ్మం జిల్లా ఇల్లందు ప్రాంతం వాసులు ఆల్లి కనకయ్య , అల్లి రాజమ్మలు సూర్య నగర్ ప్రాంతంలో భవన నిర్మాణంలో వాచ్మెన్‌గా పనిచేస్తున్నారు. మే 4 ఆదివారం తెల్లవారుజామున పాత నేరస్థుడు మచ్చ బొల్లారం నివాసి చింతకింది అనిల్ వారి దగ్గర ఉన్న బంగారం వెండి నగదు కోసం దారుణంగా తీర్చేసినట్లు వివరించారు. నేరస్తుడు చింత కింది అనిల్‌పై 29 కేసులో ఉన్నట్లు వివరించారు చిన్ననాటి నుండే దొంగతనాలకు అలవాటు పడిన అనిల్‌ను ఇంట్లోని వారు కూడా వెళ్ళగొట్టడంతో నేరాలు చేస్తూ హైదరాబాద్ ఇమ్లిబన్ బస్ స్టేషన్‌లో పడుకుని తిరిగి అల్వాల్ ప్రాంతానికి వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఏప్రిల్ 26న జైలు నుంచి విడుదలైన నేరస్తుడు అని ముందుగా ఏప్రిల్ రెండవ తేదీన మచ్చ బొల్లారంలో ఒక ఇంట్లో దొంగతనం చేశారు. నాలుగో తేదీన వాచ్మెన్ దంపతులను హత్య చేసినట్లు వివరించారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ పంపుతున్నట్లు చెప్పారు.సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం రావడంతో అల్వాల్ సిఐ రాహుల్ దేవ్‌తో పాటు సిసిఎస్ మరియు ఎస్‌ఓటి బృందాలు ప్రత్యేక నిఘాతో నేరసుడు అనిల్‌ను అరెస్ట్ చేసినట్లు వివరించారు. కేసులో భాగస్వామ్యంతో పని చేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు

## బిజెపి మూడుచింతలపల్లి మండల నూతన అధ్యక్షుడిగా తప్పెట్ల నరేందర్ గౌడ్



**శామీర్‌పేట, మే 07 (నవభూమి ప్రతినిధి) :** మూడుచింతలపల్లి మండలం బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా కేశవరం గ్రామానికి చెందిన తప్పెట్ల నరేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే మూడుచింతలపల్లి మండలం నారాయణపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ హన్మంతు బిఆర్ఎస్ పార్టీని వీడి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డిలను కలిసి వారిని ఘనంగా సత్కరించారు



## వైభవంగా కేశవరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**శామీర్‌పేట, మే 07 (నవభూమి ప్రతినిధి) :** స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం కేశవరంలో భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో గుట్టపై వెలిసిన స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ రమేష్ గుప్తా ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కల్యాణోత్సవం అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంలో బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, గోనె హనుమంత రెడ్డి, జామ రవి, నాగరాజు, రవీందర్ రెడ్డి, పలువురు దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## సర్వేనెంబర్ 354లోని ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్



**కుత్బుల్లాపూర్ – మే7:(నవభూమి ప్రతినిధి )** కె ఎల్ యూనివర్సిటీ కబ్జా చేసిన ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని, అలాగే సర్వేనెంబర్ 354లో ఉన్నటువంటి 12ఎకరాల భూముల లో నిర్మాణమైన అక్రమ నిర్మాణాలను నిన్న సాయంత్రం హైడ్రాధికారులు కూల్చివేసి అక్కడ ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేయడాన్ని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గసమితి అభినందిస్తుందని ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీ,అదేవిధంగా 354లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని గత కొద్ది రోజులుగా పత్రికా విలేకరులు, కొన్ని సామాజిక సంస్థల నాయకుల తో పాటు సిపిఐ పార్టీగా ప్రభుత్వ అధికారులకు ఆ స్థలాన్ని కాపాడాలని అనేక వినతులు ఇచ్చిందని అందులో భాగంగానే నేడు హైడ్రా అధికారులు కాపాడారని ఈ ప్రభుత్వ భూములను కాపాడటానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి సిపిఐ పార్టీ అభినందనలు తెలియజేస్తున్నది,ఈనియోజకవర్గంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు మాట్లాడకపోవడం దారుణమని దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు కుత్బులాపూర్ నియోజకవర్గంలో పోరాటం చేస్తున్న ఒకే ఒక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. హైడ్రా అధికారులు కేవలం సర్వే నెంబర్ 354లోని భూములనే కాకుండా గాజులరామారంలో సర్వేనెంబర్ 329, 342, 326, 307, లలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కూడా కాపాడాలని కేవలం ఒక దగ్గర కాపాడి మరోచోట కాపాడకపోవడాన్ని అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. కావున ఇలాంటి అనుమానాలకు తావు లేకుండా హైడ్రా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అన్యాక్రాంతమై నటువంటి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలను కలుపుకొని ప్రభుత్వ భూములను కాపాడుకుంటామని అది ప్రజలదే కాబట్టి ప్రజలకు చెందేలా పోరాటం చేస్తామని ఆ దిశగా ప్రజలను సమీకృతం చేసామని వారిని పోరాటాల కోసం సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు ఇప్పటికైనా మిగతా రాజకీయ పక్షాలన్నీ సిపిఐ పార్టీ చేసే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు, అది నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ ప్రతి భారతీయుడికి గర్వకారణం

- భారత సైన్యం ప్రతిభా పాటవాలకు ధన్యవాదాలు
- ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేయాలి
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 7:** జమ్ము-కాశ్మీర్ లోని పహాల్గాంలో ఉగ్రవాదుల దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" విజయవంతం కావడం గర్వకారణంగా ఉందని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. అత్యంత ఖచ్చితత్వంతో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థల స్థావరాలపై దాడులు జరిపి మట్టుపెట్టడం సాహసోపేత నిర్ణయం అని, భారత సైన్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి భారతీయులుగా మనందరికీ ఎంతో గర్వకారణం అని తెలిపారు. భారత సాయుధ బలగాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ సింధూర్‌కు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నామని చెప్పారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్వహించిన నిర్దేశిత దాడులు లక్ష్యాన్ని పూర్తి చేశాయని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలని కోరారు. ఒక భారతీయ పౌరుడిగా ముందుగా మన సాయుధ దళాలకు అండగా నిలుస్తున్నానని, ఉగ్రవాద నిర్మూలన కోసం భారత సైన్యం చేపట్టిన ఈ ధైర్యవంతమైన చర్య దేశ భద్రతకు నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ దాడులు మన సైన్యం సామర్థ్యం, ధైర్యాన్ని ప్రపంచానికి స్పష్టంగా చాటాయని, మనమంతా ఒకే గొంతుకై, ఒకే స్వరంతో వినిపిద్దామని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ప్రపంచంలోనే లేకుండా రూపుమాపాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది సంఘ విద్రోహశక్తులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలని పిఎసి చైర్మన్ గాంధీ అన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ప్రజలు ఎవరూ భయభ్రాంతులకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు

# ఎల్ఆర్ఎస్ పనులను వేగవంతం చేయాలి



**కుత్బుల్లాపూర్ – మే 7:(నవభూమి ప్రతినిధి)–** మునిసిపల్ కమిషనర్ సాబీర్ అలీ నిజాంపేట్ నగరపాలక సంస్థ లోని వివిధ శాఖల వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల, రాజీవ్ యువ వికాసము, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు కేటాయించబడిన టార్గెట్ మేరకు వేగవంతముగా విచారణచేసి జిల్లా కలెక్టర్ కి నివేదికలు పంపుటకు త్వరితగతిన విచారణ నివేదికలు సమర్పించుటకై ఆదేశాలు జారి చేశారుఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ జోష్నాదేవి , డి ఈ వసంత , యునెస్ , మేనేజర్ పవన్ కుమార్, రెవిన్యూ అధికారి రమేష్, జయరాజు, ప్రియాంక వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– మే 7:(నవభూమి ప్రతినిధి)–** జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో "గ్రేస్ క్యాన్సర్ హౌండేషన్ బైబిల్ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేద ప్రజలకు వైద్యశిబిరాలు ఎంతగానోఉపయోగపడుతాయని, ఈవైద్యశిబిరాలను అందరూ సద్వినియోగ పరుచుకోవాలి. మానవ సేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్‌కు, పేదలు అధికంగా నివసించే అయోధ్య నగర్ వంటి ప్రాంతాల్లో ఇలాంటి వైద్యశిబిరాలు ఏర్పాటుచేసిన బైబిల్ మిషన్‌కు నా అభినందనలు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ పాస్టర్ చిట్టి బాబు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్, శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యేసు, ఉపాధ్యక్షులు ఉమేష్ సింగ్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు బాల్ రాజ్ గౌడ్, సోమనర్సయ్య, మహిళా నాయకురాలు నర్మదా, జ్యోతి పాల్గొన్నారు

# ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా నిలవాలి

**కుత్బుల్లాపూర్ – మే 7:(నవభూమి ప్రతినిధి)** భూభారత సాయుధ బలగాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ సిందూర్‌కు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పాకిస్తాన్ పాక్ ఆక్రమిత కాశ్మీర్ పీఓకేలోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు దేశ ప్రజలందరినీ గర్వపడేలా చేశాయని




పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలని కోరారు.

# నరేష్ కుమార్ రాజ్ నాగసాని జన్మదిన వేడుకలకు

## అభిమానులు కార్యకర్తల శుభాకాంక్షలు అభినందనల వెల్లువ

■ పటాన్‌చెరు భారతీయ జనతా పార్టీ నేత నరేష్ కుమార్ రాజ్ నాగసాని జన్మదిన వేడుకలు



**ఖైరతాబాద్ ఏప్రిల్ 7 (నవభూమి ప్రతినిధి)–** ఈరోజు పుట్టినరోజు జర్పుకుంటున సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు 113వ డివిజన్, బిజెపి పార్టీ డైనమిక్ యువ నాయకులు, ప్రజల ఆత్మా బంధువు, శ్రీ.నరేష్ కుమార్ రాజ్ నాగసాని టముదిరాజ్ జన్మదిన వేడుకకు అభిమానులు కార్యకర్తల శుభాకాంక్షలు అభినందనల వెల్లువ తోటి ప్రజ నాయకులు, యూత్ నాయకులు మా ప్రియమైన యువ నాయకులలో యువ అపర చాణక్యుడు మాటల్లో చాతుర్యం వినయ విధేయతలు పెద్దలపట్ల అభిమానం మన ఇంట్లో కలిసిపోయే ఆప్తుడు. మృదుస్వభావి, కుటుంబంలోనే కాక అందరితో (భారత కుటుంబంలో) నేను సైతం అంటూ కలిసి ముందు అడుగు



వేస్తున్న యువ కెరటం, వారి మాటలలో అన్నారు. అనునిత్యం ప్రజా సేవయే మాధవ సేవయే అంటూ, అన్న అంటే నేను ఉన్నానంటూ చిన్న వయసులోనే ఎన్నెనో బ్లడ్ డొనేషన్ కార్యక్రమలు, కరోనా (కోవిడ్– 19) మహమ్మారి కాలంలో కూడా నరేష్ కుమార్ చేసిన ఎలలేని సేవలు వర్ణనాతీతం. భవిష్యత్తు మరింత ఉన్నతంగా, మరిన్ని ఉన్నత స్థాయి శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ ప్రజాల మంచి కోరకు మీలాంటి మంచి యువ నాయకులు నేతగా ముందు రావాలి అని కోరుకున్నారు. ఈ క్రమంలో బిజెపి కార్యకర్తలు, నవీన్ ముదిరాజ్ (అడ్వకేట్), చిట్ల. శివ కుమార్ ముదిరాజ్, (మీడియా కన్సల్టెంట్), భారత్, సునీల్, కుందన్ ముదిరాజ్, ఇతరులు పాల్గొన్నారు

# సూర్య నగర్‌లో ముగిసిన

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ సమేత నగరేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 7:** అల్వాల్ పట్టణ పరిధి సాయిసూర్య ఎంక్లేవ్, ఫేజ్ – 2, మురళీ కృష్ణ కాలని, వాసవి టెంపుల్ రోడ్డు, ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు లో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థాన, విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా నాల్గవ రోజు బుధవారము అధివాస ఉత్థాపన, ప్రాతఃకాల పూజ, నిత్య బలిప్రదానం,



విగ్రహములకు అభిషేకములు, అధివాసాంగ హోమములు, చండీ హోమము, వాసవి మాత జయంతోత్సవము ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేసారు. సాయంత్రం శయ్యాధివాసము ప్రదోషపూజ, వేద స్వస్తి, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా తపస్య డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్య నృత్య ప్రదర్శన, తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అల్వాల్ సభ్యులు పాల్గొన్నారు

# సీతారామాంజనేయ దేవాలయంలో కుంకుమ పూజ

■ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కలశ యాత్ర

■ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి ప్రతినిధి–నవభూమి, మే 7:** శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో గల శ్రీ సీతారామంజనేయ దేవాలయంలో ఆర్య వైశ్య మహాసభ, ఐవిఎఫ్, ఐక్య వేదిక, ఆర్య వైశ్య సంఘం చందానగర్ శాఖ ఆధ్వర్యంలో కళశ యాత్ర, కుంకుమ పూజా కార్యక్రమాలు జరిపించారు.



మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులతో కలిస పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు పబ్బ మల్లేష్ గుప్త, పసుమర్తి శ్రీనివాస్ గుప్త, దారా లక్ష్మణ్ గుప్త, కెఎస్ సంపత్ కుమార్ గుప్త, జయకృష్ణ గుప్త, నటరాజ్ గుప్త, బడంపేట్ వెంకటేష్ గుప్త, వనమా శ్రీనివాస్ గుప్త, పబ్బ శ్రీనివాస్ గుప్త. ఐత భాస్కర్ గుప్త, చిన్నం సత్యనారాయణ గుప్త, లక్ష్మీ అన్నపూర్ణ, గాయత్రీ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)**పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే స్పందిస్తూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి ఏ చర్య అయినా కూకటివేళ్ళతో పెకిలించి వేయాలి. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందాం భారతీయుడైనందుకు గర్విస్తున్నాను

# మన్యం దొర అల్లూరి వర్ధంతి వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 7: (నవభూమి ప్రతినిధి)-** సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ చౌరస్తాలో నిర్వహించిన మన్యం దొర అల్లూరి వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ ధైర్యం, త్యాగం, దేశభక్తి, స్వాతంత్ర పోరాటంలో చిరస్మరణీయంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, రామకృష్ణ, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

### మేమంతా మీ వెంటే.. ఎంపీ వద్దిరాజు ప్రకటన

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 7:** ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయాలి,ఉగ్రవాదులను తుద ముట్టించాలి అమాయకులైన పర్యాటకులను అమానుషంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల శిబిరాలపై మన రక్షణ దళాలు చేపట్టిన చర్యలకు సెల్యూట్ ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన ముష్కరుల నిర్మూలన చర్యలు దిగ్విజయంగా ముగియాలి రాజకీయాలకు అతీతంగా యావత్ దేశమంతా రక్షణ దళాలకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తుంది - వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు

# సద్గురు సాయినాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని సాయిబాబా దేవాలయం 26వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానందుముఖ్యఅతిథిగా హాజరై సద్గురు సాయినాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ శ్రద్ధ, సబూరి ద్వారా ఓపిక, నమ్మకంతో ఉండండి, సమయాను గుణంగా అన్నీ సిద్ధిస్తాయనని చాటిన దైవం సద్గురు సాయినాధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి రూపిణీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

### ■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)** వాసవి కన్యకా పరమేశ్వరి ఈరోజు జయంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. త్రిశక్తి స్వరూపిణీ అయిన శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ జననం ధర్మం, అహింస, సత్యం స్త్రీ గౌరవానికి ప్రతీక, అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతాసంతోషంగా, ఆయురారోగ్యాలు ,అష్టైశ్వర్యాలతో జీవించాలి గోదావరి హోమ్స్ నందు.132 - జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి, రమాచార్యులు, నిర్వాహకులు బిక్షపతి గుప్తా, యోగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు సుభాష్ నగర్ లో.

130 - సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ లో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జయ ప్రకాశ్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆర్.సంతోష్ కుమార్ గుప్తా, జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్ రావు గుప్తా, ట్రెజరర్ అశోక్ కుమార్ గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు బల్ రామ్ రెడ్డి, గుబ్బాల లక్ష్మీనారాయణ, దుర్గ రావు, శ్రీనివాస్ రాజు, దుబాయ్ శ్రీను, శేషు, శేషాచారి, వెంకటాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మీ, బిఆర్ఎస్ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ త్యాగానికి అయినా దేశ ప్రజలు సిద్ధం

### ■ బిజెపి నేత పాతూరి సుధాకర్ రెడ్డి



**మేడ్చల్ - మే 7:(నవభూమి ప్రతినిధి)-** ఉగ్రవాద స్థావరంల పై ఆపరేషన్ సింధూర్ మూకుమ్మడి దాడులను పాకిస్తాన్ అడ్డుకోలేని, ఊహించని కోలుకోలేని దెబ్బ కొట్టడంలో భారతదేశంమరోసారిసఫలీకృతమైందని బిజెపి నేత పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. పాకిస్తాన్ భారత్ పై నేరుగా యుద్ధంతో సహా ఏ విధమైన ప్రతీకార చర్యలను చేపట్టిన భారత ప్రజలు కులాలను మతాలను ప్రాంతాలను రాజకీయ పార్టీల జెండాలను ఎజెండాలను సిద్ధాంతాలను పక్కకు పెట్టి సమిష్టిగా ఎదుర్కొంటుందని తెలిపారు . ఏ త్యాగానికైనా దేశ ప్రజలు సిద్ధంగా ఉంటారని పాకిస్తాన్ మన దేశంపై 77 సంవత్సరాలుగా నేరుగా మూడుసార్లు యుద్ధంతో , దేశంలో అంతర్గతంగా ఉగ్రవాదం మతం పేరు మీద అరాచకాలు బాంబు పేలుళ్లు ఉగ్రవాదుల దాడులతో అభం శుభం తెలియని అమాయక ప్రజలు, సైన్యం పోలీసు భద్రతా సిబ్బంది చాలామంది ప్రాణాలు, ఆస్తి నష్టం అంగవైకల్యం అశాంతికి గురైన భారతదేశం అని పేర్కొన్నారు. ఇప్పుడు భారత్ తప్పని పరిస్థితిలో చేపట్టే యుద్ధం అంతిమ యుద్ధం అని మళ్ళీ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని భారత్ లోఅంతర్గత అశాంతిని నెలకొల్పకుండా బొందపెట్టి చర్మ గీతం పాడమే భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ విధానమని తెలిపారు.

# అపురూపలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, పార్టీ విప్ వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే -7:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీవెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అపురూప కమ్యూనిటీ హాల్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో అపురూప కాలనీ వాసులతోపాటు సమీప కాలనీవాసులు వారి ఇళ్లలో నిర్వహించుకునే శుభకార్యాలు, పండుగలు, సాంస్కృతిక కార్యకలాపాలకు "అపురూప కమ్యూనిటీ హాల్" చక్కటి వేదిక అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషాచారి, దుర్గారావు, పి ఎస్ ఎన్ రాజు, వల్లభనేని రమణ, పందిరి యాదగిరి, అపురూప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిప్పారెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణారావు, సెక్రటరీ వివి రమణ, జాయింట్ సెక్రటరీ కిష్టారెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు సురేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సీతారామ, హనుమంతరావు, అంజయ్య, ఎస్.కె.షఫీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలపై మెరుపు దాడి

## మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో బీజేపీ నేతల సంబురాలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** ఇటీవల కాశ్మీర్ లో టూరిస్ట్ ల పై పాకిస్తాన్ ఉగ్రవాదులు నిర్వహించిన దాడిని మంగళవారం అర్ధరాత్రి తర్వాత నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తో భారత ప్రభుత్వం తిప్పి కొట్టింది. ఈ సందర్భంగా బుధవారం మల్కాజిగిరి చౌరస్తా లో బిజెపి కార్పొరేటర్ వి శ్రవణ్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో బక్క నాగరాజ్, సునీల్ యాదవ్, హరి, వేణుగోపాల్ యాదవ్ సాయి,రమేష్ శంకర్, ప్రేమ్, నర్సింహా ప్రజలు పాల్గొన్నారు.

# 20న 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సహకరించాలి: సిఐటియు

- కార్మికుల హక్కులను పరిరక్షించాలి
- లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు



**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి మరియు అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాలలో 20 మే 2025 దేశభక్తి సమ్మెను జయప్రదం చేయడానికి యాజమాన్యాలు సహకరించాలని సమ్మె నోటీసులు బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని



మోడీ ప్రభుత్వం కార్మికుల పైన కార్మిక హక్కుల పైన ఎక్కుపెట్టిన యుద్ధంలో దేశవ్యాప్తంగా కార్మిక లోకం ఐక్యమై పోరాటం చేస్తున్నదని అన్నారు. యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలకు , కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లు అమలు చేయాలనే ఆపేక్ష అనేది ముఖ్యమైన భాగంగా ఉందన్నారు. ముఖ్యంగా పని గంటలు పెంపుదల మరియు పని పరిస్థితులలో మార్పులు ట్రేడ్ యూనియన్ హక్కులను హరించడం శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం కార్పొరేట్ల లాభపేక్ష నెరవేర్చడం కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటీకరణ ఆపాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భీ.మణిక్యం, ప్రవీణ్, నీరుడి యాదయ్య, కే. ఆంజనేయులు, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం అమలు పూర్తి స్థాయిలో లేనందువలనే కుల మత విద్వేషాలు









**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)** స్వతంత్ర భారతంలో అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ రాజ్యాంగాన్ని అమలు పరచడంలేదు హప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీదదృష్టితప్పఅమలుచేయడంలేదు. ఆవేదన వ్యక్తపరిచినకవులు, కళాకారులు రాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్న కు వక్తల అభినందనలుతెలంగాణా భాషాసాంస్కృతిక శాఖసౌజన్యంతో, తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో ,చిత్తారమ్మ ఫంక్షన్ హాల్‌లో ,భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కవులు ,కళాకారులు,పాత్రికేయులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు,అనంతరం వక్తలు మాట్లాడుతూ, రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి, గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ,డాక్టర్ బిఅర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని,కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని,రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు, జరిగితే, సమానత్వం ,సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు ,మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని,ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు,పాశంయాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్, సుప్రజ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, విసికే రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్,సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్,సి పి ఎం నాయకుడు ఉమా మహేష్, జర్నలిస్ట్ సుగ్రీవుడు,చిరుమర్తిరాజు,బైరాగిమోహన్ రాచకొండ రమేష్, విశ్వనాధుల పుష్పగిరి, మల్లేష్,అంజి బాబు, జర్నలిస్ట్ భాస్కర్, యాసాల బాలరాజ్ సాయిరాజ్, ప్రసన్న అక్క, కవులు ,కళాకారులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టు పార్టీ వెంటే బడుగు, బలహీన వర్గాలు

**కొత్తగూడెం మే 7 నవభూమి ప్రతినిధి:** నియోజకవర్గ పరిధిలోని దళిత, గిరిజన కాలనీలు, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, అయన కృషికి సహకారం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణపరిధిలోని పాత కొత్తగూడెం ఎస్సి కాలనీ పార్టీ శాఖా సమావేశం నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. గ్రామాలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులకె పేదలు కష్టాలు తెలుసని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీ వెంటే పేద, బడుగు, బలహీన వర్గాలు ఉంటారని, పార్టీకి వారే బలమన్నారు. సమస్యలను గుర్తించి చైతన్యవంతమైన ఉద్యమాలు, పోరాటాలు చేయడం ద్వారానే పరిస్కారం లభిస్తుందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో భవాని, కిలారు ప్రసాద్, కళ్లకుల భాస్కర్, నాగేందర్, రామారావు, బండి మంగ, గుర్రం వెంకటేశ్వర్లు, అంజి, జ్యోతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ పర్యాటకంపై ప్రభుత్వ ప్రత్యేక ఫోకస్

- మిస్ వరల్డ్ ఈవెంట్ షెడ్యూల్‌లో ప్రభుత్వం
- రూరల్ టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు కంటెస్టెంట్‌లకు ఫీల్డ్ టూర్
- అందాల పోటీలతో తెలంగాణ గ్రామీణ అందాలకు దక్కనున్న ప్రపంచవ్యాప్త ప్రచారం
- మిస్ వరల్డ్ ఈవెంట్ రాష్ట్రంలో గ్రామీణ పర్యాటక వృద్ధికి తోడ్పాటు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే7:** తెలంగాణ పర్యాటకం అంటే ఇప్పటి వరకూ మనకు ఎక్కువ వినిపించే పేరు ఒక్కటే.. అదే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణ ను పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యతను ఇస్తుంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్ ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.... 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్ లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు

అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు సందర్శించనున్నారు.

మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్ట థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు.

ఈ నెల 14 న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్ లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్ ను సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి నృత్యం ను తిలకిస్తారు.

ఈ నెల15 న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని

యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు.

ఈ నెల 16 న మహబూబ్ నగర్ జిల్లాలోని లోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామం లో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్ హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు.

మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యత ను ప్రపంచానికి తెలుపడంతో పాటు తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది.

మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సందర్శించనున్న గ్రామీణ పర్యాటక ప్రదేశాల ప్రత్యేకతలు ఇవే

**బుద్ధవనం,బౌద్ధ థీమ్ పార్క్**

తెలంగాణలోని నాగార్జునసాగర్ వద్ద అమరి ఉన్న బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ధ్యానం, యోగా కార్యక్రమాలు, మైండ్ఫుల్నెస్ ప్రాక్టీస్ల ద్వారా మానసిక ప్రశాంతతను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి మరియు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. బౌద్ధమతం పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ స్థలాన్ని తప్పక సందర్శించాలి. ప్రకృతి సౌందర్యం, నిశ్శబ్దత మనస్సును ఆత్మావలోకనం చేయడానికి అనువైన వాతావరణాన్ని ఇస్తాయి.





బుద్ధవనం ఆధ్యాత్మిక పునరుజ్జీవనం మరియు స్వీయ-అన్వేషణకు ఒక పవిత్ర కేంద్రంగా నిలిచింది!

**వేయి స్థంభాల గుడి**

హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం యొక్క శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం యొక్క అద్భుతమైన నమూనాగా ఇది. ప్రతి సంవత్సరం వేలాది పర్యాటకులు ఈ గుడిని సందర్శిస్తారు.

**వరంగల్ కోట**

కాకతీయ రాజవంశం యొక్క వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకుపైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళా తోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోట యొక్క ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియజేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది.

**రామప్ప గుడి**

ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం యొక్క వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. ప్రత్యేకత ఏమిటంటే, గర్భగుడి పైకప్పు తేలికైన ఇటుకలతో నిర్మించబడి, శబ్ద ప్రతిధ్వనిని మార్చే సామర్థ్యం కలిగి ఉంది. ఈ గుడి భూకంపన-నిరోధక నిర్మాణ శైలికి ప్రసిద్ధి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చే పర్యాటకులు కాకతీయుల శాశ్వత కళా వైభవాన్ని తప్పక ప్రశంసిస్తారు.

**పోచంపల్లి చీరలు**

పోచంపల్లి (పుట్టపాక) ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టు దారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. "ఇకత్" టెక్నిక్లో రంగు వేసిన దారాలు సరిగ్గా మ్యాచ్ అయ్యేలా నేతగార్లు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తారు. ప్రతి చీర తయారీకి 10-20 రోజులు వరకు సమయం పడుతుంది. 2005లో జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ పొందిన ఈ చీరలు యునెస్కో యొక్క "సిటీ ఆఫ్ క్రాఫ్ట్" గా గుర్తింపు పొందాయి. సాంప్రదాయ రంగులతో పాటు ఆధునిక డిజైన్లతో కూడిన పోచంపల్లి చీరలు భారతదేశం తో సహా విదేశీ మార్కెట్లలోనూ డిమాండ్ కలిగివున్నాయి. సహజ రంగులను ఉపయోగించడం వల్ల ఎకో ఫ్రెండ్లీ గా ఉండటం వీటి ప్రత్యేకత. ప్రపంచ వేదికపై తెలంగాణ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి ఈ చీరలు.








**పిల్లల మర్రి వృక్షం**

మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న పిల్లల మర్రి వృక్షం (పిల్లలమర్రి) ఒక అద్వితీయ ప్రకృతి ఆశ్చర్యం. లిఫికస్ బెంగాలెన్సిస్‌లి జాతికి చెందిన ఈ ప్రాచీన వృక్షం సుమారు 700 ఏళ్లకు పైగా చరిత్ర కలిగి ఉంది. 3 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఈ వృక్షం యొక్క ఎయిరియల్ రూట్లు భూమిపైకి వేలాడుతూ, సహజ "స్తంభాల" సృష్టిస్తాయి. స్థానికులకు ఇది సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సహజ వేదికగా పనిచేస్తుంది. పక్షులు, కీటకాలు, చిన్న జంతువుల ఆవాసానికి ఆశ్రయం ఇచ్చి జీవవైవిధ్యాన్ని కాపాడుతుంది. స్థానిక పురాణాల ప్రకారం. ప్రతి సంవత్సరం ఇక్కడికి వేలాది పర్యాటకులు విచ్చేసి, ఈ ప్రకృతి విస్మయాన్ని ఆరాధిస్తారు. ప్రభుత్వం ఇది ఒక పరిరక్షిత స్మారకంగా గుర్తించింది. ప్రాచుర్యం, పర్యావరణ ప్రాధాన్యతలతో ఈ వృక్షం తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి సంకేతం!


**యాదగిరిగుట్ట దేవాలయం**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటి. ఇది పంచముఖ నరసింహ స్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందింది. గుట్ట పైకి 120 మెట్లు ఎక్కి చేరుకునే ఈ దేవస్థానం చరిత్ర చాళుక్యుల కాలానికి చెందినది. 2016లో ప్రభుత్వం దీన్ని రాజస్థాన్ మార్బుల్, బంగారు పూతలతో అలంకరించింది. ప్రధాన గర్భగుడిలో స్వయంభూ శిలారూపంలో నరసింహుడు, లక్ష్మీదేవి ఏకీభావంతో కనిపిస్తారు. ద్రవిడ, చాళుక్య వాస్తుశైలి మిళితమైన ఈ ఆలయం తెలంగాణలో ఆధ్యాత్మిక-పర్యాటక మహత్వాన్ని సార్థకం చేస్తోంది.









# ప్రజలు భయభ్రాంతులకు గురి కావొద్దు..అప్రమత్తంగా ఉండండి

### ఢిల్లీ నుంచి హుటాహుటిన హైదరాబాద్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 7:** ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని, అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కాగా ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో తక్షణమే బయలుదేరి హైదరాబాదు రావాల్సిందిగా ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ద్వారా కోరడంతో హుటాహుటిన డిప్యూటీ సీఎం హైదరాబాద్ బయలుదేరారు. ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే పోలీసు విభాగానికి ఫిర్యాదు చేయాలని డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రజలకు సూచించారు

# అల్లూరి 101వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, మే 7, (నవభూమి ప్రతినిధి) :**మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఉషా ముళ్లపూడి ఆర్చ్ సమీపంలో గల ఆయన విగ్రహానికి క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను, పోరాట గాథలను స్మరించుకున్నారు. "ఆజాద్ హింద్ భావనను ఆదివాసీలలో నాటిన తొలితరం నాయకుడు అల్లూరి. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు. విగ్రహానికి పుష్పార్చన అనంతరం,అల్లూరి సాహసోపేత జీవితం,దేశ స్వాతంత్ర్యంలో ఆయన పోషించిన పాత్రపై యువ నాయకులు ప్రసంగాలు చేశారు



# అక్రమంగా నివసిస్తున్న చట్టవిరుద్ధమైన బంగ్లాదేశీ , పాక్,రోహింగ్యాలను గుర్తించి వెళ్లగొట్టండి

- ■ వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి
- ■ బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో వినతి పత్ర సమర్పణ



**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ధ్రువ పత్రాలు లేని లేదా తప్పుడు దోపత్రాలతో చట్టవిరుద్ధమైన బంగ్లాదేశీ , పాకిస్తాన్ మరియు రోహింగ్యాలు అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించాలని ఈరోజు నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి స్టేషన్ ఆఫీసర్ ఉపేందర్ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ భారత్ పాకుల మధ్య ఉద్రిక్తత నైపధ్యంలో భారత విదేశాంగ శాఖ ప్రకటించిన డేటా ప్రకారం దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని అందులో భాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో గత కొన్ని సంవత్సరాలలో దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి ముఖ్యంగా వెస్ట్ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి వర్తక వ్యాపారాలతో పాటు ఇతర పనులు చేస్తూ చాలా మంది కార్పొరేషన్ పరిధిలో నివసిస్తూ ఉంటున్నారు వారిలో మెజార్టీ వ్యక్తులకు మన దేశానికి సంబంధించిన ఐడి ప్రూఫ్ ఆయన ఆధార్ లేకపోవడం మరి కొంతమంది అక్రమ డాక్యుమెంట్లతో ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని ఇలా తప్పుడు దృవీకరణ పత్రాలు పొందిన వారు మనలో కలిసిపోయి స్థానికంగా వివిధ వ్యాపారాలు నిర్వర్తిస్తున్నారు వారి ఐడెంటిటీ ప్రజల సంక్షేమ దృష్ట వెరిఫై చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ తరఫున సీఐ ఉపేందర్ గారిని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు సచిన్ మల్లిక్ , శ్రీనివాస్ గుప్తా, కౌశిక్ నాయుడు, వెంకటేష్ ముదిరాజ్, సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సింధూర్ భాగంగా జేఎన్టీయూ హెచ్‌లో సంబురాలు





**కూకట్‌పల్లి, మే 07, (నవభూమి ప్రతినిధి) :** ఉగ్రవాదులు గాని ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న దేశాలు సైతం భయపడే విధంగా ఆపరేషన్ సింధూరర్ ని విజయవంతం చేసి ముగించాలని జేఎన్టీయూ హెచ్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు అన్నారు. ఆపరేషన్ సింధూర్ భాగంగా భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడి చేసినందుకు గాను బుధవారం జేఎన్టీయూ హెచ్ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా విశ్వ విద్యాలయ ఉపకులపతి టి కిషన్ కుమార్ రెడ్డి కి, రిజిస్టర్ వెంకటేశ్వరరావు కి, ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి ని కలిసి మిఠాయిలు తినిపించుకొని విద్యార్థులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు మాట్లాడుతూ భారత సైన్యం , భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై చేసిన ఆపరేషన్ సింధూర్ ని మేము స్వాగతిస్తున్నాం , సమర్థిస్తున్నామని గర్వంగా చెప్పారు. ఈ మొత్తం పథకాన్ని ఇద్దరు మహిళలు మహిళ అధికారులు ముందుండి నడపడం నిజంగా అభినందనీయమని అన్నారు. కోరారు, ఉగ్రవాదం అనేది ఏ దేశ అభివృద్ధికైనా, ప్రపంచ అభివృద్ధికైనా ఒక విఘాతం అనే విషయాన్ని ప్రపంచ దేశాలు గమనించి అందరూ భారత్తో కలిసి నడిచే ఈ ఉగ్రవాద సమస్యకు శాశ్వత ముగింపు పలకాలని కోరారు, దేశ ప్రజలంతా భారత సైన్యానికి భారత సైనికులకు సంబంధించిన కుటుంబాలకు అండగా, మద్దతుగా నిలిచి భరోసానివ్వాలి అన్నారు, ఎవరైతే ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి చేసి భారతదేశ ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారో , వారి కుట్రలు భగ్నమయ్యేలాగా వివిధ రంగాల్లో స్థిరపడినటువంటి ప్రముఖులు అంతా కూడా కాశ్మీర్ ని సందర్శించి ఉగ్రవాదులు చేసే ఉగ్రదాడులు భారత దేశాభివృద్ధిని, జమ్ము కాశ్మీర్ పర్యాటక రంగ అభివృద్ధిని, కాశ్మీర్ నీ సందర్శించే యాత్రికులను ఆపలేవు అనే విషయాన్ని తెలియజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, శివకృష్ణ, సంగెం సిరి, పూల అరవింద్, అర్జున్, అనీష్, సోను, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఏసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఏఇ ఏ జ్ఞానేశ్వర్



**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)** బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ 1445 గంటలకు . ఏ.జ్ఞానేశ్వర్, ఏఇ ఆపరేషన్స్, ఏఇ ఆపరేషన్స్, , ఏసిబి,టిజిఎస్ పి డిసిఎల్ రంగారెడ్డి యూనిట్, అతను 50,000/- లంచం డిమాండ్ చేసినప్పుడు అధికారికంగా ఐ.సి.సి చూపించినందుకు ఫిర్యాదుదారు నుండి లంచంగా రూ. "63 kv ట్రాన్స్‌ఫార్మర్ కోసం పనిని పూర్తి చేయడానికి ఫిర్యాదుదారు ప్లాట్‌కు9%చీశీ% (3ఫేజ్) మీటర్లను అమర్చడానికి". నిందితుడైన అధికారి తన పబ్లిక్ డ్యూటీని సరిగ్గా నిజాయితీగా నిర్వర్తించాడు. ఈ సందర్భంగా ఏఓ నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎ.జ్ఞానేశ్వర్, ఎఇ (ఆపరేషన్స్), ప్రగతినగర్, టిజిఎస్‌పిడిసిఎల్‌ని అరెస్టు చేసి గౌరవనీయమైన ఇస్ట్ అడిల్ ముందు హాజరుపరిచారు. ఎస్ పిఇ ఏసిబి కేసులకు ప్రత్యేక న్యాయమూర్తి, హైదరాబాద్ నాంపల్లిలోని కోర్టు. కేసు విచారణలో ఉంది.ఫోన్ నంబర్ 1064కి కాల్ చేయండి టోల్ ఫ్రీ నంబర్

ఎవరైనా ప్రభుత్వ సేవకుడు లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఏసిబి యొక్క టోల్ ఫ్రీ నంబర్, అంటే 1064ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఏసిబి, తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు WhatsApp (9440446106), Facebook (తెలంగాణ ACB), Xగతంలోగా Twitter(@TelanganaACB%) ద్వారా కూడా సంప్రదించవచ్చు. బాధితురాలి/ఫిర్యాదుదారు పేరు వివరాలు రహస్యంగా ఉంచబడతాయి న్నారు.

# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ లోని 191 ఎన్టీఆర్ నగర్ లో తమిళ బోనాలు సందర్బంగా ముత్యాలమ్మ దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ . ఈ సందర్బంగా మాట్లాడుతూ అమ్మవారి దయ వల్ల ప్రజలంతా సురక్షితంగా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ దేవాలయా చైర్మన్ మంజునాథ్, తమిళ బోనాలు కమిటీ సభ్యులు లక్ష్మి, కాలప్ప, దేవరాజ్, శ్రీను, మాయ కుమార్, శివ అప్ప, తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఆర్మీ జవాన్ శ్యామ్ మృతి

## నివాళులు అర్పించిన అధికారులు



**మేడ్చల్ - ,మే 7: (నవభూమి ప్రతినిధి)** సైనికునిగా దేశానికి విశిష్ట సేవలందించిన ఆర్మీ జవాన్ గణపురం శ్యామ్(51) అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. తూముకుంట మున్సిపాలిటీ దేవరాయంజాల్ కు చెందిన గణపురం శ్యామ్ ఇటీవల అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జమున మృతి చెందారు. ఆర్మీ అధికారులు, జవాన్ లు పాల్గొని సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అందరితో కలగొలుపుగా ఉంటు సేవలందించటం లో ముందుండే మాజీ జవాన్ శ్యామ్ మృతి పట్ల స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 2 కిరాణా దుకాణాల్లో చోరీ

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి: సిఐ సత్యనారాయణ



**మేడ్చల్- మే 7:(నవభూమి ప్రతినిధి)-** అర్ధరాత్రి మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు దొంగలు కిరాణా దుకాణాలను టార్గెట్ చేశారు. మేడ్చల్ సిఐ సత్యనారాయణ కథనం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ పట్టణ ప్రధాన మార్కెట్లో ఉన్నటువంటి రెండు వేరు వేరు కిరాణా దుకాణాల షటర్ల తాళాలు ధ్వంసం చేసి షాపులో ఉన్న నగదుని చోరీ చేసినట్లు తెలిపారు. దుకాణ యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనాఅనుమానాస్పదంగా కనిపించిన పక్షంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ సత్యనారాయణ స్థానిక ప్రజలకు సూచించారు

# నూతన చీఫ్ సెక్రటరీగా నియమితులైన కే.రామకృష్ణారావుని సచివాలయంలో కలిసి అభినందించిన బీసీ నేతలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 7:** పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఎస్ కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్ ఈరోజు సచివాలయంలో నూతన ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులైన కే.రామకృష్ణారావు ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలిసి అభినందించినట్లు రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. అనంతరం ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి కాకతీయ,తెలంగాణ, పాలమూరు,మహాత్మా గాంధీ,శాతవాహన యూనివర్సిటీలలో కళాశాల యాజమాన్యాలు పరీక్షలను బహిష్కరించారని సకాలంలో పరీక్షలు జరగకపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులన్నింటినీ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి



**కుత్బుల్లాపూర్ - మే 7:(నవభూమి ప్రతినిధి) -** ఆంధ్ర రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్యగౌడ్ జగదీర్ గుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో ఘనంగా వర్ధంతి ఉత్సవాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చేసిన సేవలు మరువలేవని బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని వదిలిన తర్వాత మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర రాష్ట్ర దళితముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య సేవలు చేశారని అన్నారు నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచారు దేశంలోనే మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ని కాంగ్రెస్ పార్టీ దళితుని ముఖ్యమంత్రి చేసిందని గుర్తు చేశారు అఖిలభారత కాంగ్రెస్ పార్టీకి జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు నెహ్రూ గాంధీ కుటుంబం ఎస్సీ ఎస్టీ బీసీలకు అనేకమైన రాజకీయ అవకాశాలు కల్పించిన చరిత్ర ఉందని అన్నారు విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసి విద్యను అందించారని అన్నారు ఈ వర్ధంతి కార్యక్రమంలోఆల్ ఇండియా రాష్ట్రీ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అవి జై జేమ్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి వైబాలరాజు ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ గడ్డమీద కలమ్మ సత్య లక్ష్మి సిహెచ్ లక్ష్మి సులోచన కాంగ్రెస్ నాయకులు యాదగిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# వలస ఆదివాసీలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

**కొత్తగూడెం మే 7 నవభూమి ప్రతినిధి:** రెండు దశాబ్దాలకుపైగా పెనగడప అటవీ ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పందిళ్ళపల్లి విద్యార్థిని దీక్షిత



**చింతకాని, నవభూమి, మే 7:** మహారాష్ట్ర వార్ధ జిల్లా పరిధిలో డియోలిలో మే 9 నుండి 12 వరకు జరగనున్న 51వ జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టుకు ఖమ్మం జిల్లా నుండి పందిళ్ళపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల చెందిన కేతవరపు దీక్షిత ఎంపికైంది. పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన దీక్షిత ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. తన ప్రతిభను చాటుకొని చాటుకొని దీక్షిత గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతలపాటి శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాఠశాల పిడి కృష్ణారావు దీక్షితకు అభినందనలు తెలిపారు. దీక్షిత కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనం ప్రభాకర్ రెడ్డి ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, అలవాల జనార్దన్ రావు, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం అభినందనలు తెలిపారు

# రాజీవ్ యువ వికాస పథకం పేదలకు అందని ద్రాక్ష

## మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇన్చార్జీ పిల్లి రవి వర్మ



**బూర్గంపాడు మే 7 నవభూమి:** రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోరు ఆధారంగా అమలు చేయడం వలన అసలు లబ్ధి పొందాల్సిన పేద ప్రజలకు ఇది అందని ద్రాక్షగా మారుతుందన్న ఆవేదనను మాలమహానాడు పినపాక నియోజకవర్గం ఇన్చార్జి పిల్లి రవి వర్మ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన ఎంతో మంది పేద కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు, వాటికి సంబంధించిన చెల్లింపులు కట్టని కారణంగా వారి సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగింది. ఇప్పుడు అదే సిబిల్ స్కోర్‌ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారుస్తే, దాదాపు 40 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ప్రస్తుతం 16.25 లక్షల మంది పథకానికి దరఖాస్తు చేసిన నేపథ్యంలో, ఇంత పెద్ద సంఖ్యలో పేదలు ఈ అవకాశాన్ని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. పథకం కింద నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయబడతాయి కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బ్యాంకు అధికారులతో చర్చించి, సిబిల్ స్కోరు తీసేయాలని కోరారు

# అంజనాపురంలో ఘనంగా అల్లూరి వర్ధంతి వేడుకలు

**గార్ల, నవభూమి, మే 7:** దివంగత స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను న్యూ డెమోక్రసి పార్టీ కార్యకర్తలు బుధవారం గార్ల మండలం అంజనా పురంలో ఘనంగా నిర్వహించారు. అంజనాపురం క్రాస్ రోడ్లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసి మండల కార్యదర్శి జి. సక్రు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమర పోరాటం, గిరిజన ప్రజలు, వారి హక్కుల కోసం సీతా రామ రాజు జరిపిన పోరాటాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి, భాస్కర్, చంద్రా రావు, బుజ్జి, శారద, శాంతి, రాములు, పాల్గొన్నారు

